# ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2016కు నోబెల్ శాంతి బహుమతి పొందిన జువాన్ మాన్యుయేల్ శాంటోస్‌కు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) ఈయన కొలంబియా ప్రస్తుత అధ్యక్షుడు.

బి) ఈయన లాటిన్ అమెరికా నుంచి నోబెల్ శాంతి బహుమతి అందుకున్న రెండో వ్యక్తి.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**2.** కిందివాటిలో 2016 రియో ఒలింపిక్స్‌లో కొత్తగా చేరిన క్రీడ/ క్రీడలు ఏవి?

1) గోల్ఫ్ 2) రగ్బీ 3) బేస్‌బాల్ 4) గోల్ఫ్, రగ్బీ

**3.** ఆసియాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రామన్ మెగసెసే అవార్డును 2016కు అందుకున్న భారతీయులు ఎవరు?

1) బెజవాడ విల్సన్ 2) T.M. కృష్ణ

3) సందీప్ చతుర్వేది 4) బెజవాడ విల్సన్, T.M. కృష్ణ

**4.** ప్రస్తుత ఉత్తర కొరియా అధ్యక్షుడు ఎవరు?

1) కిమ్ ఇల్ సంగ్ 2) కిమ్‌జోంగ్ ఇల్

3) కిమ్ జోంగ్ ఉన్ 4) రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్

**5.** కింది వాక్యాల్లో సరైనవి ఏవి?

ఎ) అణుబాంబులో కేంద్రక విచ్ఛిత్తి ద్వారా శక్తి విడుదల అవుతుంది.

బి) హైడ్రోజన్ బాంబు పేలుడుకు అవసరమైన ఉష్ణోగ్రత కోసం మొదట కేంద్రక విచ్ఛిత్తి జరుగుతుంది.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**6.** జికా వైరస్ వ్యాప్తికి కారణం ఏమిటి?

1) ఈడిస్ ఈజిప్టే దోమ 2) ఎడిస్ ఆఫ్రికా దోమ

3) రీసెస్ కోతులు 4) అన్నీ

**7.** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) జూన్ 21 2) జూన్ 20 3) జూన్ 19 4) జూన్ 25

**8.** G.S.T ని విస్తరించండి.

1) Goods and Sales Tax

2) Goods and Service Tax

3) Goods and Sample Tax

4) Grants and Service Tax





www.eenadupratibha.net

**9.** అణు సరఫరా దేశాల బృందం (NSG)లో సభ్యత్వం వల్ల భారత్‌కు కలిగే లాభాలను పరిశీలించండి.

ఎ) ఇతర సభ్యదేశాల వద్ద ఉన్న అత్యాధునిక అణు సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందవచ్చు.

బి) అణుశక్తి పరికరాల ఉత్పత్తిని వాణిజ్యపరంగా చేయడానికి భారత్‌కు వీలవుతుంది.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**10.** ప్రపంచ శాంతి సూచీలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 140 2) 141 3) 142 4) 73

**11.** 12వ G – 20 శిఖరాగ్ర సదస్సు 2017లో ఎక్కడ జరగనుంది?

1) హంగ్ ఝౌ 2) మాస్కో 3) న్యూయార్క్ 4) హాంబర్గ్

**12.** 'జునో'కు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) భూమి నుంచి అత్యధిక దూరానికి సౌరశక్తి సాయంతో దూసుకెళ్లిన వ్యోమనౌక

బి) గెలీలియో తర్వాత జూపిటర్ కక్ష్యలోకి వెళ్లిన మూడో వ్యోమనౌక

పై వాటిలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**13.** దేశంలో బహిరంగ మల విసర్జనను రూపుమాపిన తొలి రాష్ట్రం ఏది?

1) కేరళ 2) పంజాబ్ 3) గోవా 4) మహారాష్ట్ర

**14.** ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా గ్రాస్ వాల్యూ ఆడెడ్‌ను సాధించిన జిల్లా ఏది?

1) విశాఖపట్నం 2) చిత్తూరు 3) కృష్ణా 4) తూర్పుగోదావరి

**15.** రోటా వైరస్ వ్యాక్సిన్ దేనికి సంబంధించింది?

1) డయేరియా 2) రూబెల్ల 3) పోలియో 4) ఎన్‌సెఫలైటిస్

**16.** కిందివాటిలో దేనిలో ఇనుము అధికంగా లభిస్తుంది?

1) పాలు 2) గుడ్డు 3) పెరుగు 4) ఆకుకూరలు

**17.** C – విటమిన్‌కు ఉన్న మరో పేరేంటి?

1) ఆస్కార్బిక్ ఆమ్లం 2) ఫోలిక్ ఆమ్లం

3) సయానో కొబాలమైన్ 4) రైబోఫ్లావిన్

**18.** హిమోగ్లోబిన్‌లో ఉన్న లోహమేది?

1) మెగ్నీషియం 2) ఇనుము 3) కోబాల్ట్ 4) మాంగనీస్

**19.** మానవ శరీరంలో అతిపెద్ద అంగం ఏది?

1) చర్మం 2) కాలేయం 3) మూత్రపిండాలు 4) క్లోమం

**20.** మానవ శరీరంలో ఉండే మాస్టర్ గ్రంథి ఏది?

1) థైమస్ గ్రంథి 2) అడ్రినల్ గ్రంథి 3) థైరాయిడ్ గ్రంథి 4) పిట్యూటరీ గ్రంథి

**21.** ట్రకోమా వ్యాధి శరీరంలోని ఏ భాగానికి వస్తుంది?

1) గుండె 2) మెదడు 3) ఊపిరితిత్తులు 4) కళ్లు

**22.** మానవుడి తలలో ఉండే ఎముకల సంఖ్య ఎంత?

1) 6 2) 22 3) 60 4) 26

**23.** టేకు శాస్త్రీయ నామం ఏమిటి?

1) షొరియారొబస్టా 2) ఫైనస్ రాక్స్‌బర్గ్

3) డాల్ బెర్జియసిసో 4) టెక్టోనియా గ్రాండిస్

**24.** హైడ్రిల్లా అనేది ఒక....

1) నీటి మొక్క 2) నేల మీద పెరిగే మొక్క

3) జలగ 4) నత్త

**25.** కిందివాటిలో సముద్ర కలుపు మొక్కల నుంచి లభించే మూలకం ఏది?

1) డ్యుటీరియం 2) థోరియం 3) అయోడిన్ 4) బ్రోమిన్

**26.** కృత్రిమ ఉపగ్రహాన్ని భూమిపై నుంచి కచ్చితంగా గుర్తించడానికి ఏ సాధనాన్ని వాడతారు?

1) డాప్లర్ ఎఫెక్ట్ 2) రాడార్ 3) సోనార్ 4) జీమన్ ఎఫెక్ట్

**27.** క్రికెట్ బంతిని స్వింగ్ చేయడాన్ని ఏ సూత్రం ద్వారా నియంత్రించవచ్చు?

1) న్యూటన్ మొదటి నియమం 2) పాస్కల్ నియమం

3) బెర్నౌలీ నియమం 4) గాలి ఉత్ప్లవనం

**28.** నీటి అడుగు భాగంలో ఉన్న గాలి బుడగ పైకి వచ్చినప్పుడు దాని పరిమాణం....

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది 3) మారదు 4) సగం అవుతుంది

**29.** సెల్సియస్, ఫారన్‌హీట్ థర్మామీటర్లు ఎక్కడ సమానం అవుతాయి?

1) –40°C 2) 212°C 3) 40°C 4) 100°C

**30.** X – కిరణాలను ఎవరు కనుక్కున్నారు?

1) రాంట్‌జెన్ 2) మేరి క్యూరీ 3) హంఫ్రీ డేవి 4) ఎవరూకాదు

**31.** టెలివిజన్ రిమోట్ కంట్రోల్‌లో ఏ రకం కాంతి తరంగాలను వాడతారు?

1) దృశ్యమానమైన కాంతి తరంగాలు 2) పరారుణ

3) ఎక్స్ కిరణాలు 4) గామా కిరణాలు

**32.** మోటారు వాహనాలకు వెనక నుంచి వచ్చే వాటిని గమనించడానికి ఎలాంటి అద్దాన్ని ఉపయోగిస్తారు?

1) సాధారణ 2) పుటాకార 3) కుంభాకార 4) సాధారణ, పుటాకార

**33.** సముద్రం నీలి రంగులో ఎందుకు కనిపిస్తుంది?

1) లోతు తక్కువగా ఉండటం వల్ల

2) కాంతి పరావర్తనం, విస్తరణ

3) నీటి రంగు నీలంగా ఉండటం వల్ల

4) నీటి ఉపరితలం వల్ల

**34.** ప్రపంచంలో అన్నింటి కన్నా తేలికైన మూలకం ఏది?

1) హీలియం 2) ఆర్గాన్ 3) నైట్రోజన్ 4) హైడ్రోజన్

**35.** వజ్రం ఎక్కువగా ప్రకాశించడానికి కారణం ఏమిటి?

1) పారదర్శకత 2) వక్రీభవన గుణకం 3) అధిక దృఢత్వం 4) ఎక్కువ విభాజక తలాలను కలిగి ఉండటం

**36.** రాకెట్ ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?

1) పాస్కల్ 2) అవగాడ్రో 3) బెర్నౌలి 4) న్యూటన్ మూడో నియమం

**37.** అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి మహిళా వ్యోమగామి ఎవరు?

1) వాలెంటీనా తెరిష్కోవా 2) అలెక్సీ లియోనోవ్ 3) ఎస్రెలా పెరానా 4) జన్కోల చేయి

**38.** కిందివాటిలో దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన లైట్ కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఏది?

1) ఆకాశ్ 2) విక్రాంత్ 3) తేజస్ 4) అర్జున్

**39.** ఈ – మెయిల్ పితామహుడు ఎవరు?

1) టిమ్ బెర్నౌలి 2) బాబేజ్ 3) పాస్కల్ 4) లేటామ్ లిన్సన్

**40.** భారత్‌లో మొదటి న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ను ఎక్కడ నెలకొల్పారు?

1) తారాపూర్ 2) రామగుండం 3) కాక్రపార 4) కుడంకుళం

**41.** భారత రాజ్యాంగ నిర్మాణ సభకు రాజ్యాంగ సలహాదారు ఎవరు?

1) B.N. రావు 2) సెల్వలాజ్ 3) అంబేద్కర్ 4) J.B. కృపలాని

**42.** భారత రాజ్యాంగంలో న్యాయసమీక్షను కింది ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

1) యూకే 2) యూఎస్ఏ 3) యూఎస్ఎస్ఆర్ 4) ఆస్ట్రేలియా

**43.** భారత రాజ్యాంగంలో ఏ షెడ్యూల్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల గురించి వివరిస్తుంది?

1) 1 2) 3 3) 2 4) 5

**44.** కిందివాటిలో ఏ ప్రకరణ అంతర్జాతీయ శాంతి భద్రతలు, మైత్రి గురించి తెలియజేస్తుంది?

1) 46 2) 47 3) 49 4) 51

**45.** ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలకు హామీ ఇచ్చిన రాజ్యాంగ అధికరణం ఏది?

1) 14 2) 15 3) 16 4) 17

**46.** భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో ఆదేశిక సూత్రాల గురించి పేర్కొన్నారు?

1) IV 2) V 3) VI 4) IV (A)

**47.** రాజ్యసభలో సభ్యుడు కావడానికి కావాల్సిన కనీస అర్హత వయసు ఎంత?

1) 21 2) 25 3) 30 4) 35

**48.** విద్య ఏ జాబితాలోని అంశం?

1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా 3) ఉమ్మడి జాబితా 4) అవశిష్టాంశం

**49.** సుప్రీంకోర్టు జడ్జి పదవీవిరమణ వయసు ఎంత?

1) 58 2) 60 3) 62 4) 65

**50.** ఏ రాజ్యాంగ నిబంధన గ్రామాలకు స్వపరిపాలన ఉండాలని తెలియజేస్తుంది?

1) 40 2) 39 3) 48 4) 42

**51.** భారతదేశంలో మొదటిసారిగా పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని ఏ కమిటీ సూచించింది?

1) అశోక్ మెహతా కమిటీ 2) విఠల్ కమిటీ

3) G.V.K. రావు కమిటీ 4) బల్వంతరాయ్ మెహతా కమిటీ

**52.** అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) పంచాయతీల అధికారాలను అకారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయరాదని పేర్కొంది.

బి) ఈ కమిటీ మొత్తం 132 సిఫారసులు చేసింది.

సి) స్థానిక వ్యవస్థలో SC, STలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించాలని సిఫారసు చేసింది.

డి) గ్రామ పంచాయతీలను రద్దుచేసి, వాటి స్థానంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి సరైనవి 3) బి, సి మాత్రమే 4) ఎ, బి, సి, డి

**53.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) దక్షిణ భారతదేశంలో చోళులు గ్రామ పరిపాలనకు ప్రసిద్ధి చెందారు.

బి) మొగలుల కాలంలో పట్టణ పాలన రైత్వాల్ ఆధీనంలో ఉండేది.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**54.** దంత్‌వాలా కమిటీ సిఫారసులకు సంబంధించి...

ఎ) జిల్లా ప్రణాళికల్లో కలెక్టర్ ప్రధాన పాత్ర పోషించాలి.

బి) గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి.

సి) బ్లాక్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని ప్రణాళికలు రూపొందించాలి.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి, సి

**55.** సమాజ అభివృద్ధి పథకాన్ని (Community Developement Programme) ఎవరి సలహామేరకు ప్రవేశపెట్టారు?

1) V.T. కృష్ణమాచారి 2) లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ

3) ఆచార్య వినోబాభావే 4) L.M. సింఘ్వి

**56.** గ్రామ పంచాయతీలో స్థాయీ సంఘాల సంఖ్య ఎంత?

1) 7 2) 5

3) 8 4) స్థాయీ సంఘాలు లేవు

**57.** కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం గురించి తెలియజేసే ఆర్టికల్స్ ఏవి?

1) 243, 243(A) – 243(I) 2) 243, 243(A) – 243(L)

3) 243, 243(A) – 243(N) 4) 243, 243(A) – 243(O)

**58.** జతపరచండి.

| **ఆర్టికల్స్** | **సంబంధిత అంశం** |
|---|---|
| A) 243 (A) | 1) పంచాయతీల నిర్మాణం, ఎన్నికలు |
| B) 243 (C) | 2) గ్రామసభ |
| C) 243 (D) | 3) SC, STలకు పంచాయతీల్లో రిజర్వేషన్లు |
| D) 243 (D) (1) | 4) పంచాయతీలో రిజర్వేషన్లు |

1) A-2, B-1, C-3, D-4
2) A-2, B-4, C-1, D-3
3) A-2, B-3, C-4, D-1
4) A-2, B-1, C-4, D-3

**59.** స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% మహిళా రిజర్వేషన్లను అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?

1) బిహార్
2) హరియాణా
3) దిల్లీ
4) ఆంధ్రప్రదేశ్

**60.** **నిశ్చిత వాక్యం (A):** గ్రామ పంచాయతీలో ఓటర్లుగా నమోదైన వ్యక్తులందరూ గ్రామసభలో సభ్యులుగా ఉంటారు.

**హేతువు (R):** గ్రామసభకు అధ్యక్షుడిగా సర్పంచ్ వ్యవహరిస్తారు.

1) A, R రెండూ విడివిడిగా వాస్తవాలే, A కి R సరైన వివరణ.
2) A, R రెండూ విడివిడిగా వాస్తవాలే. కానీ, A కి R సరైన వివరణ కాదు.
3) A వాస్తవం, R అవాస్తవం.
4) A అవాస్తవం, R వాస్తవం.

**61.** కింది వాక్యాలను గమనించండి.

ఎ) పంచాయతీ అనేది గ్రామస్థాయిలో గ్రామ సంబంధ విషయాలపై చర్చావేదికగా వ్యవహరిస్తుంది.

బి) పంచాయతీలోని వార్డుల సంఖ్య 5 కి తగ్గకుండా, 21 కి మించకుండా ఉండాలి.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ, బి
4) ఎ, బి రెండూ కాదు

**62.** గ్రామ సర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?

1) గ్రామంలోని మొత్తం జనాభా
2) గ్రామంలోని పురుషులు, స్త్రీలు
3) గ్రామంలోని ప్రత్యేక వర్గాలకు చెందిన ప్రజలు
4) గ్రామంలోని ఓటర్లు అందరూ

**63.** కిందివాటిలో సరికాని జత ఏది?

ఎ) అశోక్‌మెహతా కమిటీ – రెండంచెలు

బి) L.M. సింఘ్వి కమిటీ – న్యాయ పంచాయతీలు

సి) దంత్‌వాలా కమిటీ – జిల్లా ప్రణాళిక

డి) హనుమంతరావు కమిటీ – బ్లాక్ లెవల్ ప్రణాళిక

1) ఎ, బి
2) బి, సి
3) సి, డి
4) ఎ, డి

www.eenadupratibha.net

**64.** మండల పరిషత్ అధ్యక్షుడు కింది ఏ విధంగా ఎన్నికకవుతాడు?

1) ఓటర్ల ద్వారా ప్రత్యక్షంగా

2) మండల పరిషత్ సభ్యుల ద్వారా

3) మండలంలోని సర్పంచులందరి ద్వారా

4) మండల పరిషత్‌లో ఎన్నికైన సభ్యుల ద్వారా

**65.** స్థానిక సంస్థలకు సంబంధించిన మొదటి తీర్మానం ఏది?

1) రిప్పన్ తీర్మానం 2) మేయో తీర్మానం

3) వికేంద్రీకరణ కమిషన్ 4) పైవేవీ కావు

**66.** కింది వాక్యాల్లో సరికాని దాన్ని గుర్తించండి.

1) గ్రామసభలో ఆ గ్రామంలోని ప్రజలందరూ సభ్యులుగా ఉంటారు.

2) గ్రామ సర్పంచ్‌ను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.

3) గ్రామ సర్పంచ్ పంచాయతీ, గ్రామసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.

4) సర్పంచ్ తన రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారికి ఇస్తాడు.

**67.** 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అధికారాలను పూర్తిగా గ్రామీణ స్థానిక స్వపరిపాలనా సంస్థలకు అప్పగించిన రాష్ట్రాలు ఏవి?

1) కేరళ 2) కర్ణాటక 3) పశ్చిమ్ బంగ 4) కేరళ, పశ్చిమ్ బంగ

**68.** కింది వాక్యాల్లో సరైన దాన్ని గుర్తించండి.

1) గ్రామ పంచాయతీ కరణీయ విధులు – మంచినీటి సరఫరా, శ్మశానవాటికల నిర్మాణం

2) గ్రామ పంచాయతీ అకరణీయ విధులు – పార్కులు, రోడ్ల నిర్మాణం మొదలైనవి

3) మేజర్ పంచాయతీ వార్షిక ఆదాయం రూ. 60,000 కన్నా తక్కువ

4) పైవన్నీ సరైనవే

**69.** కిందివాటిలో జిల్లా పరిషత్ స్థాయి సంఘం కానిది ఏది?

1) వ్యవసాయ స్థాయి సంఘం

2) విద్యా, వైద్య స్థాయి సంఘం

3) విత్తం, ప్రణాళికల స్థాయి సంఘం

4) కార్మిక, పారిశుద్ధ్య స్థాయి సంఘం

**70.** మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేనివారు ఎవరు?

1) ఎన్నికైన సభ్యులు

2) కోఆప్ట్ అయిన సభ్యులు

3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు

4) ఆ మండలానికి చెందిన గ్రామపంచాయతీ సర్పంచులు

**71.** పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ 2) అశోక్ మెహతా కమిటీ

3) నరసింహారావు కమిటీ 4) వెంగళరావు కమిటీ

www.eenadupratibha.net

**72.** మండల పరిషత్‌కు సంబంధించి...

ఎ) మండలానికి సంబంధించిన పరిపాలనా విభాగమే మండల పరిషత్

బి) మండల పరిషత్ కాలపరిమితి 5 సంవత్సరాలు

సి) MPTC సభ్యులు చేతులెత్తే విధానం ద్వారా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎన్నుకుంటారు

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ, బి  2) బి, సి  3) ఎ, సి  4) ఎ, బి, సి

**73.** కిందివాటిలో దేన్ని స్థానిక సంస్థల 'మాగ్నా కార్టా'గా పిలుస్తారు?

1) 1870 లార్డ్ మేయో తీర్మానం  2) 1872 లార్డ్ రిప్పన్ తీర్మానం

3) 1833 చార్టర్ చట్టం  4) 1, 2

**74.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) పంచాయతీల కాలపరిమితిని ఆర్టికల్ 243 (D) తెలియజేస్తుంది.

బి) ఆర్టికల్ 243 (G) పంచాయతీ సభ్యుల అనర్హతలను తెలియజేస్తుంది.

సి) ఆర్టికల్ 243 (F) పంచాయతీ అధికారాలు, హక్కులు, బాధ్యతలను తెలియయజేస్తుంది.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ, బి  2) బి, సి  3) ఎ, బి, సి  4) ఏదీకాదు

**75.** కింది రాష్ట్రాల్లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేనికి వర్తించదు?

1) మేఘాలయ  2) సిక్కిం  3) గోవా  4) హిమాచల్ ప్రదేశ్

**76.** పంచాయతీరాజ్ సంస్థల ఆధారంగా వికేంద్రీకరణ ప్రణాళికను సూచించింది ఎవరు?

1) బల్వంతరాయ్ మెహతా కమిటీ  2) మహలనోబిస్ కమిటీ

3) అశోక్ మెహతా కమిటీ  4) గాడ్గిల్ కమిటీ

**77.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభను సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరిగా నిర్వహించాలి. అయితే అవి ఎప్పుడెప్పుడు నిర్వహించాల్సి ఉంటుంది?

1) ఏప్రిల్ 3, అక్టోబరు 14  2) ఏప్రిల్ 3, అక్టోబరు 3

3) ఏప్రిల్ 14, అక్టోబరు 3  4) ఏప్రిల్ 24, అక్టోబరు 3

**78.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) జిల్లాపరిషత్‌లో ఆ జిల్లాలోని అన్ని పంచాయతీ సమితుల అధ్యక్షులు, జిల్లా కలెక్టర్, అందరు ఎంపీ, ఎంఎల్ఏ, ఎంఎల్‌సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

బి) 1959 చట్టానికి 1963లో చేసిన సవరణ ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడిగా పని చేయడానికి అనర్హుడు.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే  2) బి మాత్రమే  3) ఎ, బి  4) ఏదీకాదు

**79.** జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక ఏవిధంగా జరుగుతుంది?

1) నామినేటెడ్  2) పరోక్షం  3) ప్రత్యక్షం  4) ఏదీకాదు

**80.** స్థానిక సంస్థల ప్రతినిధులను తొలగించే అధికారం ఎవరికి ఉంది?

1) డిప్యూటీ కలెక్టర్  2) జాయింట్ కలెక్టర్  3) జిల్లా కలెక్టర్  4) గవర్నర్

**81.** ఆంధ్రప్రదేశ్‌లో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1991 2) 1992 3) 1994 4) 1995

**82.** భారత రాజ్యాంగంలోని IX భాగం ప్రకారం ఏర్పాటైన ఒక రాష్ట్ర ఆర్థిక సంఘం కింది అంశాలపై గవర్నర్‌కు సిఫారసు చేస్తుంది.

ఎ) రాష్ట్రం విధించే పన్నుల ద్వారా సమకూరే నికర ఆదాయాన్ని రాష్ట్రం, పంచాయతీల మధ్య పంపిణీ చేయడం.

బి) రాష్ట్ర సంఘటిత నిధి నుంచి పంచాయతీలకు మంజూరు చేసే సహాయ గ్రాంట్లు.

పై వాక్యాల్లో సరైనది ఏది?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి రెండూ 4) ఎ కాదు, బి కాదు

**83.** బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసు మేరకు 'జిల్లా పరిషత్ అధ్యక్షుడి'గా ఎవరు కొనసాగుతారు?

1) జిల్లా కలెక్టర్ 2) జాయింట్ కలెక్టర్

3) డిప్యూటీ కలెక్టర్ 4) జిల్లా సూపరింటెండెంట్

**84.** కింది నిబంధనల్లో దేనికింద షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ప్రతి పంచాయతీలో రిజర్వేషన్ కల్పించారు?

1) 243 (Q) 2) 243 (V) 3) 243 (S) 4) 243 (D)

**85.** భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ఆదేశానుసారం ఉన్న అంశాలు ఏవి?

ఎ) పంచాయతీ సభ్యత్వ అనర్హత కోసం నిబంధన

బి) రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం

సి) స్థానిక ప్రభుత్వాల ఎన్నికల సంఘానికి అధికారాన్ని ఇవ్వడం

డి) రాష్ట్ర ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయడం

పై వాటిలో సరైనవి ఏవి?

1) ఎ, బి, డి 2) బి, సి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి మాత్రమే

**86.** భారతదేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టిన గవర్నర్ జనరల్ ఎవరు?

1) లార్డ్ హేస్టింగ్స్ 2) లార్డ్ బెంటింక్ 3) లార్డ్ కర్జన్ డి) లార్డ్ రిప్పన్

**87.** కిందివాటిలో గాంధీకి సంబంధం లేని ఉద్యమం ఏది?

1) సహాయ నిరాకరణ ఉద్యమం 2) శాసనోల్లంఘన ఉద్యమం

3) హోమ్‌రూల్ ఉద్యమం 4) క్విట్ ఇండియా ఉద్యమం

**88.** భారతదేశంలో రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపకుడు ఎవరు?

1) సి.ఆర్. దాస్ 2) జయప్రకాష్ నారాయణ

3) ఎం.ఎన్. రాయ్ 4) పి. సుందరయ్య

**89.** ఇండియన్ ముస్లిం లీగ్ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

1) 1902 2) 1906 3) 1909 4) 1916

**90.** భారతదేశంలో ఆంగ్లేయులు మొదటి వర్తక స్థావరాన్ని ఎక్కడ స్థాపించారు?

1) బొంబాయి 2) మద్రాస్ 3) హుగ్లీ 4) సూరత్

**91.** పంటల బీమా పథకంలో ఎన్ని పంటలను చేర్చారు?

1) 25 2) 20 3) 30 4) 28

**92.** వ్యవసాయ కార్మికులకు ఉపాధి లభించక ఖాళీగా ఉండే స్థితిని ఏమంటారు?

1) ప్రచ్ఛన్న నిరుద్యోగం
2) చక్రీయ నిరుద్యోగం
3) రుతుసంబంధ నిరుద్యోగం
4) ఏదీకాదు

**93.** S.S.S.O. ప్రకారం అల్ప ఉద్యోగిత అంటే వారానికి ఎన్ని గంటల కంటే తక్కువ పని చేసేవారు?

1) 20
2) 15
3) 30
4) 40

**94.** ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగాల వ్యవస్థీకరణ ఎన్ని అంచెల్లో ఉంది?

1) 3
2) 4
3) 6
4) 5

**95.** సహకార చట్టం ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) వడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యాన్ని పెంచడం
2) రైతులపై వడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యాన్ని తగ్గించడం
3) పరిశ్రమలకు రుణాలివ్వడం
4) వ్యవసాయ పరికరాలను అందించడం

**96.** సకాలంలో రుణాలను తిరిగి చెల్లించిన రైతులకు సహకార శాఖ ప్రకటించిన వడ్డీ రాయితీ ఎంత?

1) 5%
2) 4%
3) 6%
4) 7%

**97.** కిందివాటిలో వ్యవసాయ రంగానికి అత్యధిక పరపతిని అందిస్తున్న బ్యాంకులు ఏవి?

1) వాణిజ్య బ్యాంకులు
2) సహకార బ్యాంకులు
3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
4) అన్నీ

**98.** ఆప్కాబ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా సహకార బ్యాంకులు ఎన్ని?

1) 22
2) 10
3) 15
4) 5

**99.** రాష్ట్ర సహకార బ్యాంకు విధి ఏమిటి?

1) DCCB లకు నిధులను అందిస్తుంది.
2) నాబార్డు ద్వారా 50 నుంచి 90 శాతం నిధులను సమకూరుస్తుంది.
3) RBI నుంచి నేరుగా రుణ సౌకర్యం పొందుతుంది.
4) పైవన్నీ

**100.** సహకార పత్రిక స్థాపకుడు ఎవరు?

1) ముట్నూరి కృష్ణారావు
2) B. పట్టాభి సీతారామయ్య
3) కాశీనాథుని నాగేశ్వరరావు
4) ఎవరూ కాదు

**101.** రాయడానికి కలం, తవ్వడానికి ....

1) పార
2) గొయ్యి
3) గొడ్డలి
4) శ్రమ

**102.** తండ్రికి తల్లి, కొడుకుకు...

1) కూతురు
2) అల్లుడు
3) మరిది
4) కోడలు

**103.** CDE : ZXY : : EDC : ?

1) XYZ
2) YXZ
3) XZY
4) ZYX

**104.** WASP ను PAWS గా రాస్తే BOER ను ఏవిధంగా రాస్తారు?

1) EBRO 2) BROE 3) ROBE 4) EBOR

**105.** 5, 12, 19, 26, 33, ?

1) 36 2) 38 3) 63 4) 40

**106.**




1) 64 2) 512 3) 16 4) 24

**107.** కింది పటంలో త్రిభుజాలెన్ని?



1) 16 2) 32 3) 40 4) 12

**108.** రాజు ఉత్తరం వైపు 10 మీ. నడిచి ఆ తర్వాత దక్షిణం వైపు 6 మీ. నడిచాడు. మళ్లీ 3 మీ. తూర్పు వైపు నడిచాడు. రాజు తాను బయలుదేరిన స్థానం నుంచి ఏ దిశలో, ఎంత దూరంలో ఉన్నాడు?

1) 5 మీ., ఈశాన్యం 2) 7 మీ., తూర్పు 3) 5 మీ., పడమర 4) 7 మీ., ఆగ్నేయం

**109.** A, B సోదరులు, C, D సోదరీమణులు. A అనే వ్యక్తి D సోదరీమణి కొడుకు అయితే C, B కు ఏమవుతారు?

1) నాన్న 2) అమ్మ 3) అత్త 4) మామ

**110.** 1947 ఆగస్టు 15 ఏ వారం అవుతుంది?

1) మంగళవారం 2) బుధవారం 3) గురువారం 4) శుక్రవారం

**111.** ఒక రోజులో గడియారంలోని ముల్లులు ఎన్నిసార్లు లంబంగా ఉంటాయి?

1) 44 2) 22 3) 11 4) 24

**112.** 101 నుంచి 200 వరకు ఉన్న ప్రధాన సంఖ్యలు ఎన్ని?

1) 18 2) 19 3) 20 4) 21

**113.** రెండు సంఖ్యల మధ్య నిష్పత్తి 9 : 5, ఆ సంఖ్యల మొత్తం 224. అయితే, ఆ సంఖ్యలేవి?

1) 100, 124 2) 150, 74 3) 144, 80 4) 200, 24

**114.** నాలుగు వరుస సరి సంఖ్యల సరాసరి 27. అయితే వాటిలో కనిష్ఠ సంఖ్య ఏది?

1) 23 2) 22 3) 25 4) 24

**115.** 70లో $\frac{4}{5}$ వ వంతు, 112లో $\frac{5}{7}$ వ వంతు కంటే ఎంత శాతం తక్కువ?

1) 24% 2) 30% 3) 36% 4) 42%

**116.** రూ. 7,500 కు 4% రేటుతో 2 సంవత్సరాలకు అయ్యే చక్రవడ్డీ ఎంత?

1) రూ. 600 2) రూ. 712 3) రూ. 612 4) రూ. 750

**117.** చక్రవడ్డీ ప్రకారం కొంత సొమ్ము 2 సంవత్సరాల్లో $2\frac{1}{4}$ రెట్లు అయితే, వడ్డీరేటు ఎంత?

1) 25% 2) 30% 3) 40% 4) 50%

**118.** 10 మీ./సె. వేగాన్ని కి.మీ./గం. లో తెలపండి?

1) 46 కి.మీ./గం. 2) 12 కి.మీ./గం. 3) 100 కి.మీ./గం. 4) 36 కి.మీ./గం.

**119.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నగరం అమరావతి మొత్తం విస్తీర్ణం మొదట్లో ఎంత?

1) 572 చ.కి.మీ 2) 478 చ.కి.మీ 3) 217 చ.కి.మీ 4) 872 చ.కి.మీ

**120.** సి.ఆర్.డి.ఎకు అధ్యక్షుడిగా ఎవరు ఉంటారు?

1) గవర్నర్ 2) ముఖ్యమంత్రి 3) ఆర్థికశాఖ మంత్రి 4) ఎమ్మెల్యే

**121.** ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి మొదట భూమిలిచ్చిన మహిళ ఎవరు?

1) కె. ఆదిలక్ష్మమ్మ 2) ఎం. స్వరాజ్యమ్మ 3) ఆర్. రంగమ్మ 4) గంగా

**122.** విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో ప్రభుత్వ సంస్థల జాబితా ఎంత?

1) 207 2) 314 3) 309 4) 107

**123.** విభజన చట్టంలో ఉద్యోగుల గురించిన నిబంధనలను ఏ భాగంలో వివరించారు?

1) 18 2) 32 3) 8 4) 4

**124.** విద్య, ఉద్యోగావకాశాల్లో స్థానికులకు ఎంత శాతం కేటాయిస్తారు?

1) 105% 2) 209% 3) 85% 4) 45%

**125.** ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు రంగంలో ఉన్న విత్తన శుద్ధి కేంద్రాలు ఎన్ని?

1) 470 2) 86 3) 309 4) 590

**126.** సూక్ష్మ సేద్యం ప్రాజెక్టును ఎప్పుడు ప్రారంభించారు?

1) 2001 2) 2009 3) 2015 4) 2003

**127.** దేశంలో మొత్తం మంచి నీటి రొయ్యల ఉత్పత్తిలో 80% ఏ జిల్లా నుంచి లభిస్తోంది?

1) కడప 2) చిత్తూరు 3) కృష్ణా 4) నెల్లూరు

**128.** భారతదేశంలో మొదటిసారిగా సెజ్ పాలసీని ఏ రాష్ట్రం ప్రకటించింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్ 3) మహారాష్ట్ర 4) రాజస్థాన్

**129.** విభజన తర్వాత ఏపీలో తొలి సీఐఐ సదస్సు ఎక్కడ జరిగింది?

1) తూర్పు గోదావరి 2) కృష్ణా 3) అనంతపురం 4) విశాఖపట్నం

**130.** ఆంధ్రప్రదేశ్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవు ఏది?

1) విశాఖపట్నం 2) కృష్ణపట్నం 3) నిజాంపట్నం 4) కాకినాడ

**131.** కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ రెండో ఛైర్మన్?

1) ఆర్.ఎస్. బచావత్ 2) బ్రిజేష్ కుమార్ 3) బి. పాండ్యా 4) మహేంద్రన్

**132.** బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తుది నివేదికను ఎప్పుడు ప్రకటించింది?

1) 2010, డిసెంబరు 30
2) 2016, మే 26
3) 1969, ఏప్రిల్ 16
4) 2004, జూన్ 4

**133.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?

1) 12 భాగాలు, 108 సెక్షన్లు, 13 షెడ్యూళ్లు
2) 13 భాగాలు, 108 సెక్షన్లు, 12 షెడ్యూళ్లు
3) 14 భాగాలు, 108 సెక్షన్లు, 13 షెడ్యూళ్లు
4) ఏదీకాదు

**134.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 లోని రెండో భాగం తెలియజేసే అంశం ఏది?

1) పదజాలం వివరణ
2) జిల్లాలు, రాష్ట్ర సరిహద్దులు
3) హైకోర్టుకు సంబంధించిన సమాచారం
4) పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజక వర్గాల విభజన

**135.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో షెడ్యూల్డ్ తెగల జాబితా గురించి తెలియజేసే షెడ్యూల్ ఏది?

1) 6
2) 7
3) 5
4) 4

**136.** కిందివాటిలో ఆంధ్రప్రదేశ్‌లో పూర్తిగా కలిపిన మండలం/ మండలాలు ఏది/ ఏవి?

1) కుకునూరు
2) చింతూరు
3) బూర్గంపాడు
4) కుకునూరు, చింతూరు

**137.** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిని గురించి తెలియజేసే సెక్షన్ (పునర్విభజన చట్టం – 2014లో) ఏది?

1) సెక్షన్ – 5
2) సెక్షన్ – 6
3) సెక్షన్ – 3
4) ఏదీకాదు

**138.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం ఉమ్మడి గవర్నర్లను గురించి తెలియజేసే సెక్షన్ ఏది?

1) సెక్షన్ – 7
2) సెక్షన్ – 6
3) సెక్షన్ – 5
4) ఏదీకాదు

**139.** కిందివారిలో శివరామకృష్ణన్ కమిటీలో సభ్యులు ఎవరు?

1) రతిన్ రాయ్
2) అరోమర్ రెవి
3) జగన్ షా
4) అందరూ

**140.** రాజధాని నిర్మాణానికి ప్రత్యేక ఆర్థిక సాయం అందజేయడాన్ని తెలియజేసే సెక్షన్ (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం) ఏది?

1) సెక్షన్ – 94(3)
2) సెక్షన్ – 94(4)
3) సెక్షన్ – 94(1)
4) సెక్షన్ – 94(5)

**141.** 'పేదరిక తీవ్రతను అంచనా వేయడానికి' అనే అంశాన్ని ఏ పంచవర్ష ప్రణాళికలో ఉపయోగించారు?

1) నాలుగో పంచవర్ష ప్రణాళిక
2) ఆరో పంచవర్ష ప్రణాళిక
3) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక
4) ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక

**142.** భారత్‌లో మూల్య హీనీకరణం మొదటిసారిగా ఏ సంవత్సరంలో జరిగింది?

1) 1949
2) 1966
3) 1991
4) 1992

**143.** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒకటి తప్ప అన్ని కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది. అది ఏది?

1) 500 రూపాయల నోటు
2) 100 రూపాయల నోటు
3) 10 రూపాయల నోటు
4) ఒక రూపాయి నోటు

**144.** నాబార్డ్ కింది ఏవిధంగా గ్రామీణాభివృద్ధికి తోడ్పడుతుంది?

1) వ్యవసాయదారులకు ప్రత్యక్షంగా రుణాలివ్వడం ద్వారా
2) ఆర్థికంగా ధన సాయం చేయడం ద్వారా
3) గ్రామ పంచాయతీలకు సాయపడటం ద్వారా
4) జిల్లా పరిషత్‌లకు సాయపడటం ద్వారా

**145.** విదేశీ మారక ద్రవ్యాన్ని ఏ బ్యాంకు నియంత్రించగలదు?

1) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) ఫెడరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**146.** వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చిన పంచవర్ష ప్రణాళిక ఏది?

1) మొదటిది 2) రెండోది 3) మూడోది 4) నాలుగోది

**147.** హరితవిప్లవం కిందివాటిలో వేటిని ఆధారంగా ఉపయోగించుకుంది?

1) నూతన ఎగుమతులు
2) నూతన క్రిమి సంహారకాలు
3) హైబ్రిడ్ విత్తనాలు, నీటివనరులు
4) అన్నీ

**148.** నూతన పారిశ్రామిక విధాన ప్రధాన ఉద్దేశం ఏమిటి?

1) ప్రభుత్వ రంగంలోని కొన్ని నిశ్చిత కీలక రంగాలను ప్రైవేటీకరించడం
2) వ్యాపార లైసెన్సింగ్‌ల సరళీకరణ, విదేశీ వ్యాపార నియంత్రణ
3) విదేశీ మారక నియంత్రణ చట్టం రద్దు
4) అన్నీ

**149.** భారతదేశంలోని ఏ పారిశ్రామిక విధాన తీర్మానం ద్వారా చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ఇతోధికంగా ప్రాధాన్యం ఇచ్చారు?

1) 1948 2) 1956 3) 1977 4) 1980

**150.** ప్రత్యేక ఆర్థిక మండళ్ల చట్టం ప్రధాన లక్ష్యాలు ఏవి?

1) అదనపు ఆర్థిక కార్యక్రమాలను పెంచడం
2) ఉద్యోగ అవకాశాలను పెంపొందించడం
3) వస్తుసేవల ఎగుమతులకు ప్రోత్సాహం
4) అన్నీ

## జవాబులు

1-3; 2-4; 3-4; 4-3; 5-3; 6-1; 7-1; 8-2; 9-3; 10-2; 11-4; 12-1; 13-1; 14-3; 15-1; 16-4; 17-1; 18-2; 19-1; 20-4; 21-4; 22-2; 23-4; 24-1; 25-3; 26-1; 27-3; 28-1; 29-1; 30-1; 31-2; 32-3; 33-2; 34-4; 35-2; 36-4; 37-1; 38-3; 39-4; 40-1; 41-1; 42-2; 43-1; 44-4; 45-3; 46-1; 47-3; 48-3; 49-4; 50-1; 51-4; 52-4; 53-1; 54-4; 55-1; 56-4; 57-4; 58-4; 59-1; 60-2; 61-3; 62-4; 63-3; 64-4; 65-2; 66-1; 67-4; 68-1; 69-4; 70-4; 71-1; 72-4; 73-2; 74-4; 75-1; 76-1; 77-3; 78-3; 79-2; 80-3; 81-3; 82-3; 83-1; 84-4; 85-2; 86-2; 87-3; 88-3; 89-2; 90-4; 91-4; 92-3; 93-3; 94-1; 95-2; 96-3; 97-4; 98-1; 99-4; 100-2; 101-1; 102-4; 103-2; 104-3; 105-4; 106-2; 107-1; 108-1; 109-2; 110-4; 111-1; 112-3; 113-3; 114-4; 115-2; 116-3; 117-4; 118-4; 119-3; 120-2; 121-1; 122-4; 123-3; 124-3; 125-3; 126-4; 127-4; 128-1; 129-4; 130-2; 131-2; 132-1; 133-1; 134-2; 135-1; 136-4; 137-1; 138-1; 139-4; 140-1; 141-1; 142-1; 143-4; 144-2; 145-1; 146-1; 147-3; 148-2; 149-3; 150-4.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు రూపొందించారు)**